నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
గురువారం | 14 నవంబరు 2024 పేజీలు 8





మహానంది క్షేత్రంలో ఈ నెల 15న

# కోటి దీపోత్సవం



జ్వాలా తోరణం నిర్వహిస్తున్న దృశ్యం (ఫైల్ ఫోటో)

- జ్వాలాతోరఫ,గంగాహారతి వేడుకలు

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది పుణ్యక్షేత్రంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురష్కరించుకొని కోటి దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి, వేద పండితులు రవిశంకర అవధానీలు తెలిపారు. 15వతేదీ శుక్రవారం రోజున వేలాది మంది భక్తుల మిగతా 2లో

కాతా కుటుంబానికి

## డిసిసి పదవి దక్కేనా..?

- పార్టీని నమ్ముకున్న కార్యకర్తకు న్యాయం జరిగేనా..?



నారా లోకేష్‌తో కాతా రమేష్‌రెడ్డి (ఫైల్‌ఫోటో)

**మిడుతూరు మేజర్ న్యూస్ :** పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీకి విధేయత చూపుతూ, పార్టీలో కొనసాగుతూ మండలంలో పార్టీ అభ్యున్నతి కోసం పాటు పడిన కాతా కుటుంబానికి న్యాయం జరిగే నా అంటూ మండల, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కాతా అభి మానులు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో ఎన్టీఆర్ ప్రభంజనం తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా అంటూ స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించినప్పటి నుండి కాతా కుటుంబం పార్టీలో కొనసాగుతూ నంది కొట్కూర్ రాజకీయ మిగతా 2లో



రాష్ట్ర ముఖ్యమంత్రితో మిడ్తూరు మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి (ఫైల్‌ఫోటో)

- నాడు విద్యార్థిని-నేడు విద్యార్థినే..
- కోసిగిలో విద్యార్థుల పై లైంగికదాడులు
- రెండు ఫోక్సో చట్టం నమోదు
- ఆందోళనలో తల్లిదండ్రులు

**కోసిగి మేజర్ న్యూస్:** తల్లిదండ్రులు తమ పిల్లలను ముఖ్యంగా ఆడబిడ్డలను బాగా చదివించి ఉన్నతమైన స్థానంలో చూడాలన్న ఆశయాలను కామాంధుల వల్ల వారి ఆశలు అడియాశలు అవుతూనే ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా రోజురోజుకి మహిళలపైన, విద్యార్థినిలపైన చిన్నారులపైన లైంగికదాడులు జరుగుతూనే ఉన్నాయి. అయితే కోసిగి మండలంలో కూడా ఇద్దరి విద్యార్థినిలపై లైంగికదాడులు జరిగిన సంఘటన కోసిగిలోను, కడదొడ్డి గ్రామాలలో చోటుచేసుకుంది. కోసిగి గ్రామంలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థినిపై కోసిగి గ్రామానికి చెందిన ముల్లా జిలాన్ అనే వ్యక్తి లైంగిక దాడులు చేసినట్లు తల్లి ఫిర్యాదుచేసినట్లు ఫోక్సో చట్టం కింద యస్ఐ చంద్రమోహన్ నమోదుచేసి రిమాండ్‌కు తరలించి 30 రోజులు కాకముందే కడదొడ్డి గ్రామంలో వైకాపా పార్టీకి చెందిన గ్రామ సర్పంచ్ ఉసేని, వినోద్, మజ్జిగ సూరి అనే ముగ్గురు ఇంట్లో పడుకొన్ని ఉన్న మిగతా 2లో

# నాడు కోసిగిలో-నేడు కడదొడ్డిలో




ప్రణాళికబద్ధంగా అక్రమంగా

## అనుమతులు

- ప్రణాళిక అధికారుల పై సీఎంఓకు ఫిర్యాదు
- విచారణకు ప్రత్యేక కమిటీ




నగర పాలక కార్యాలయ సంస్థ

**కర్నూలునగరం,మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థలోని ప్రణాళిక విభాగంలో అనుమతులను అక్రమంగా ఒక ప్రణాళిక బద్ధంగా ఈ విభాగం అధికారులు ఇచ్చేస్తున్నారు. దీంతో పట్టణ ప్రణాళిక విభాగం అక్రమాలకు నిలయంగా మారింది. పైసలివ్వందే.. బిల్డింగ్ మిగతా 2లో

గోనెగండ్ల నుంచి కదిలిన

## వలస బండ్లు



అలువాల, గంజహళ్లి నుంచి వలసలు వెలుతున్న దృశ్యం

- ఉన్నచోట బ్రతక లేక
- అలువాల, కులుమాల, గంజహళ్ళి నుంచి 200 మంది కూలీలు తెలంగాణకు వలస

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఈ ఏడాది వలసలు పెరిగిపోతున్నాయి.గ్రామాల్లో కూలీపనులు లేవు ఉపాధి పనులు కల్పించే మిగతా 2లో

మద్దూరు,చాపిరేవుల గ్రామాల్లో కలెక్టర్

## ఆకస్మిక పర్యటన

- ఆరోగ్య కేంద్రం,ప్రాథమికోన్నత పాఠశాల తనిఖీలు
- ఫార్మాసిస్ట్ పై క్రమశిక్షణా చర్యలకు ఆదేశాలు
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి



మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజకుమారి

# మహానంది క్షేత్రంలో ఈనెల 15న కోటి దీపోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

మధ్య కోటి దీపోత్సవంతో పాటు గంగాహారతి,జ్వాలాతోరణ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులు, మహిళలు ఈ పూజలలో పాల్గొని స్వామివార్ల అనుగ్రహం పొందాలని వారు తెలిపారు.

# నాడు కోసిగిలో-నేడు కడదొడ్డిలో

(మొదటి పేజీ తరువాయి)

8వ తరగతి విద్యార్థినిపై అత్యాచార యత్నానికి పాల్పడడం జరిగింది. దీనితో తల్లిదండ్రులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయడంతో వారిపై ఫోక్సో చట్టం నమోదుచేశారు. అయితే ఇప్పటికి నెలలోపు రెండు ఫోక్సో నమోదుకావడంతో మండలంలో పెద్ద చర్చాంశనీయంగా మారింది. వాటిలో చదుకునే విద్యార్థినిలును టార్గెట్ చేసుకొని కామాంధులు లైంగిక దాడులు చేయడంపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కావున పోలీసులు, అధికారులు తలిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికే అక్షరాస్యతలోను పూర్తిగా వెనుకబడినటువంటి కోసిగిలో ఇలాంటి సంఘటనలు జరిగితే ఆడపిల్లలను చదువుకోవడానికి తల్లిదండ్రులు సాహసం చేయలేరని వారికి పోలీసులు, అధికారులు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# గోనెగండ్ల నుంచి కదిలిన వలస బండ్లు

(మొదటి పేజీ తరువాయి)



అధికారులు కూడా సక్రమంగా పనులు కల్పించడంలేదు. కల్పించిన పనులకు సకాలంలో కూలీ డబ్బులు ఇవ్వడం లేదు. అందుచేత గోనెగండ్ల మండలం నుంచి గత వారం రోజులుగా వలస బండ్లు కదులుతున్నాయి. బుధవారం అలువాల కులుమాల, గంజహళ్లి గ్రామాల్లో నుంచి దాదాపు 200 మంది కూలీలు తెలంగాణకు వసల వెళ్లారు. అక్కడ పత్తి పొలంలో, పట్టణాల్లోని సిమెంట్ పనులు చేసేందుకు వెలుతున్నట్లు వారు తెలిపారు. మం డలంలోని పలు గ్రామాల నుంచి ఇప్పటికే దాదాపు 5000 మంది కూలీలు వలసలు వెళ్ళినట్లు తెలుస్తోంది. హైదరాబాద్, బొంబాయి పట్టణాల్లో సిమెంట్, గృహనిర్మాణ పనులకు కూలీలుగా పని చేసేందుకు వెలుతున్నట్లు వలస కూలీలు చెపుతున్నారు. స్థానికంగా పంట పొలాల్లో పనులు లేక పోవడం. ఉపాధి హామీ పనులు కల్పించకపోవడం, అరకొరగా కల్పించిన పనలకు కూలీ గిట్టుబాటు కాక పోవడం వల్ల వలస వెలుతున్నట్లు కూలీలు తెలుపుతున్నారు.

**NANDYAL MUNICIPALITY**

**REQUEST FOR PROPOSAL (RFP).**

**RFP Notice.No.01/EE/Engg/E1/2024 Dated : 13-11-2024**

The Nandyal Municipality is inviting Proposals from Reputed firms/ Empanelled agencies(SAC Approved) Organizations

**FOR CONSTRUCTION OF PUBLIC TOILET NEAR JAGRUTHI TYPE INSTITUTE AT BYRMAL STREET IN NANDYAL MUNICIPALITY ON BOT BASIS.**

**RFP Document issuing date : 14-11-2024 at 11.00 A.M**
**Ending Date : 27-11-2024 at 4.00 P.M**
**Opening of Bids : 28-11-2024 at 4.00 P.M**
**For more details contact the Commissioner, Nandyal Municipality**
**Contact No - 9849906655**

**Commissioner,**
**Nandyal Municipality**

# ఎన్‌సీసీతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఎన్‌సీసీ క్యాడెట్‌గా శిక్షణ పొందడం ద్వారా విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, స్వీయరక్షణ, దేశభక్తి అలవడుతుందనికర్నూలు గ్రూప్ 28వ ఆంధ్ర ఎన్‌సీసీ బాయ్స్ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ బిఎస్.ప్రసాద్ అన్నారు. అనంతపురం బ్రాహ్మణపల్లి ఎన్‌సీసీ నగర్‌లో సీఏటీసీఎక్స్ చివరిరోజు క్యాంపు క్లోజింగ్ సెర్‌మని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సూఈసీ అనేది జాతీయ యువజన విభాగమన్నారు. ఇది ఒక స్వచ్ఛంద ప్రాతిపదికన ఏర్పాటు చేసిన సంస్థ అన్నారు. దేశంలోని యువతను, క్రమశిక్షణ, దేశభక్తి కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడంల ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. వారికి డ్రిల్, ఆయుధాల వినియోగం తదితర వాటిపై శిక్షణ ఇచ్చి ఏ, బీ, సీ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో 28వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ బాయ్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శశికుమార్, అసోసియేటివ్ ఎన్‌సీసీ ఆఫీసర్లు గోవిందు, శ్రీనివాసులు, అసఫ్‌అలీ, శ్యాంకుమార్, నాగరాజు, జనార్ధన్, వెంకటేశ్వర్లు, కళావతి, ప్రసన్నలక్ష్మి, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.




మెడల్స్ అందజేస్తున్న దృశ్యం

# కాతా కుటుంబానికి డిసిసి పదవి దక్కేనా..?

(మొదటి పేజీ తరువాయి)

ముఖచిత్రంలో తమకంటూ ఒక గుర్తింపును పొంది, నియోజకవర్గంలో పార్టీ గెలుపుకు శ్రీకారం చుట్టిన కాతా అంకిరెడ్డి కుటుంబం నేటికీ నియోజకవర్గంలో రాజకీయ కేంద్ర బిందువుగా సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకొని, నియోజక వర్గంలో శాసనసభ, పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో తమ ప్రతిభాపాటవంతో అభ్యర్థుల గెలుపులో కీలక పాత్ర పోషించారు. 1994లో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వర్గంలో కొనసాగుతూ ఆయనకు వెన్నుదన్నుగా నిలిచి ఆయన విజయంలో కాతా అంకిరెడ్డి కుటుంబం కీలక పాత్ర పోషించారు. రాయలసీమ యూత్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి టిడిపిలోకి ప్రవేశించగా, అప్పటి సమయంలో కాతా అంకిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలో ఆయనకు ఘన స్వాగతం పలికి ఆయన విజయంలో కీలకపాత్ర పోషించి, మండలంలో తెలుగు దేశం పార్టీకి కంచు కోటగా మలచడంలో కాతా అంకిరెడ్డి కీలక పాత్ర పోషించారు. తదనంతరం మారిన రాజకీయ నేపథ్యంలో కాతా కుటుంబం కాంగ్రెస్ పార్టీలో చురుకై న పాత్ర పోషించి, 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో నిలిచిన గౌరు కుటుంబానికి వెన్నంటుగా ఉండి,గౌరు చరిత ఎమ్మెల్యేగా, నంద్యాల ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఎస్పీవై రెడ్డి గెలుపులో కాతా అంకిరెడ్డి మిడుతూరు మండలానికి పరిమితం కాకుం డా, తనదైన రాజకీయ చతురతతో నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి వారిద్దరి గెలుపులో కీలకపాత్ర పోషించారు. అందుకు కృతజ్ఞతగా అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి, కాతా అంకిరెడ్డి సేవలను గుర్తించి అప్పటికే కేడీసీ సీ చైర్మన్‌గా కొనసాగుతున్న పీపీ నాగిరెడ్డిని కాదని, గౌరు చరిత, ఎస్పీవై రెడ్డి అభ్యర్థనల మేరకు కాతా అంకిరెడ్డిజడ్పిటిసి బై ఎలక్షన్స్ లో రాష్ట్రస్థాయి ఎన్నిక ప్రధాన అంశంగా నిలిచింది ఆ ఎన్నికల్లో జెడ్పిటిసి కాతా కైవసం చేసుకున్నాడు. ఆ పదవి అనంతరం మరోసారి కాతా అంకిరెడ్డికి కేడిసిసి పగ్గాలను అప్పజె ప్పారు. దాదాపుగా 6 ఏళ్లపాటు కాతా అంకిరెడ్డి జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్‌గా సేవలందించి బ్యాంకు అభివృద్ధికి తనదైన ముద్ర వేశారు. అనంతరం కరోనా నేపథ్యంలో ఆయన స్వర్గీయులయ్యారు. తండ్రి అడుగుజాడల్లో పార్టీ పట్ల విధేయతను కలిగి ఉండి మండలంలో కాతా కుటుంబానికి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని, నమ్ముకున్న కార్యకర్తలను,అభిమానులను నిరాశపరచకుండా ఆయన తనయుడిగా, ఆయన రాజకీయ వారసుడిగా కాతా రమేష్ రెడ్డి, ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటూ మారుతు న్న రాజకీయాలకు అనుగుణంగా మాంద్ర శివానందరె డ్డి అడుగుజాడల్లో, గౌరు వెంకటరెడ్డి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ ఇటీవల జరిగిన శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో గిత్త జయసూర్య, బైరెడ్డి శబరి గెలుపుకు అహర్నిశలు కృషి చేశారు. ఓ వైపు గ్రామ నాయకుడిగా కొనసాగుతూనే, మండలంలో కాతా కుటుంబ అభిమానులకు చేరువగా ఉంటూ, తెలుగుదేశం పార్టీ మండల కీలక బాధ్యతలను చేపట్టి పార్టీ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తున్నారు. దాదాపు మండలంలో తెలుగుదేశం పార్టీ కన్వీనర్, క్లస్టర్ ఇన్చార్జిగా కొనసాగు తున్నారు.కాతా కుటుంబం తమ కంటూ పార్టీ తరఫున ఎలాంటి ఉన్నత పదవులు లభించకపోయినప్పటికీ, మూడు దశాబ్దాల పాటు తన తండ్రి తర్వాత తండ్రి అడుగుజాడల్లోనే నడుస్తూ పార్టీకి విధేయుడై కాతా రమేష్ రెడ్డి పార్టీకి పునర్ వైభవం రావాలని, నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయా త్రకు సైతం పార్టీ శ్రేణులు హాజరయ్యేలా కీలక పాత్ర పోషించడంతోపాటు, అప్పటి అధికార వైసిపి అరాచకా లను ఎండగడుతూ సోషల్ మీడియాలో కీలక పాత్ర పోషించారు. పార్టీకి మూడు దశాబ్దాల పాటు సేవలు అందించిన కాతా కుటుంబానికి, దాదాపు 20 ఏళ్ల తర్వాత అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ, న్యాయం చేకూర్చాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఓవైపు వ్యవసాయమే ఆధారంగా జీవనం సాగిస్తూ, మరో వైపు మండలంలో తెలుగుదేశం పార్టీ అభ్యు న్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న కాతా కుటుంబానికి ప్రస్తుతం అధికారం చేపట్టిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అగ్ర నాయకులు, తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్న కాతా రమేష్ రెడ్డికి, ఉమ్మడి సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ గా అవకాశం కల్పించి న్యాయం చేయాలని మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ కాతా కుటుంబ అభిమానులు, నాయకులు,కార్యకర్తలు కోరుతున్నారు.

# ప్రణాళికబద్ధంగా అక్రమంగా అనుమతులు

(మొదటి పేజీ తరువాయి)

అనుమతులురావు. నగర వాసులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఉన్నతాధికారులు సైతం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. అయితే చేయి తడిపితే అక్రమం సక్రమంగా మారిపోతోంది. డిప్యూటీ సిటీ ప్లానర్ నిబంధనలకు విరుద్ధంగా మామూళ్లు తీసుకొని భవన నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. క్షేత్రస్థాయిలో స్థానిక సచివాలయాల్లో పనిచేసే ప్లానింగ్ సెక్రటరీలను అక్రమ నిర్మాణాల వద్దకు పంపి డీసీపీ వద్దకు వెళ్లి సెటిల్‌మెంట్ చేసుకోవాలని పురమాయిస్తున్నారు. ఇలా వచ్చిన వారి నుంచి రూ.50వేల నుంచి రూ.లక్ష దాకా, వాణిజ్య భవనాలకు రూ.5లక్షల నుంచి రూ.10లక్షల వరకు డిమాండ్ చేసి వసూళ్లు చేస్తున్నట్లు సమాచారం. దీంతో పట్టణ ప్రణాళిక అధికారుల అవినీతి, అక్రమాలపై నగరానికి చెందిన ఓ వ్యక్తి విసిగివెరసిపోయి ఏకంగా సీఎంఓకు ఫిర్యాదు చేశారు. దీంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆ విభాగం అధికారులపై విచారణ చేపట్టాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు మున్సిపల్ శాఖ మంత్రి అక్రమాలపై విచారణ చేయాలని ఓ కమిటీని నియమించారు. ఆ కమిటీలో రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విశ్వనాథ్, టౌన్‌ప్లానింగ్ రీజినల్ డైరెక్టర్ సంజీవకుమార్‌లు నేతృత్వం వహించాలని కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో చిత్తూరు, రాయదుర్గం మున్సిపల్ కమిషనర్లు నరసింహప్రసాద్, దివాకర్‌రెడ్డి, తిరుపతి డిప్యూటీ సిటీప్లానర్ మహాపాత్రో, ఆదోని రెవెన్యూ ఆఫీసర్ నసీర్‌హుసేన్, అనంతపురం ఆర్‌డీ కార్యాలయ టీపీఏ ఓంకార్‌లు ఉన్నారు. మంత్రి ఆదేశాల మేరకు గత రెండురోజుల నుంచి ఫిర్యాదుకు సంబంధించిన విచారణను చేస్తున్నారు. విచారణను పారదర్శకంగా జరిపి ఈ నెల 15వతేదీలోపు పూర్తిస్థాయి నివేదికనుఅందజేయాలనిఉన్నతాధికారులనుమంత్రి ఆదేశించారు.

# మద్దూరు, చాపిరేవుల గ్రామాల్లో కలెక్టర్ ఆకస్మిక పర్యటన



మందులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పాణ్యం మండలంలోని మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు చాపిరేవుల గ్రామంలో సీసీ రోడ్లను జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆకస్మికంగా పర్యటించి తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఓపీ, ప్రసవాల వివరాలను మెడికల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టికతో పాటు ప్రసవాల రిజిస్టరు, మందుల స్టాక్ వివరాలు, ఇతర వైద్య రికార్డులను పరిశీలించి ఆసుపత్రి పనితీరు మెరుగుపరుచుకుని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ అధికారిని ఆదేశించారు. ఔషధ స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్త కాలం ఎల్లిన మందులు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. ఫార్మాసిస్ట్ పనితీరు సక్రమంగా లేకపోవడంతో క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారినిని కలెక్టర్ ఆదేశించారు. హెల్త్ కార్డుల వివరాలను డాక్టర్ సునీతను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

**ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఆకస్మిక తనిఖీ :** మద్దూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లోని విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉందని గ్రామంలో ఇంటింటికి తిరిగి బడిఈడు పిల్లలను గుర్తించి నమోదు చేయించాలని కలెక్టర్ హెచ్ ఎంలు, టీచర్లను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిస్తూ కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు మనబడి మన భవిష్యత్తు కింద చేపట్టిన భవన నిర్మాణాల పనులను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం చాపిరేవుల గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణాలను పరిశీలించారు.



# ఇళ్లు నిర్మించుకున్న వారందరికీ బిల్లులు చెల్లించాలి

- ప్రజా సమస్యలు పరిష్కరించాలి
- మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు డిమాండ్




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అద్దంకి ఎర్రనాగప్ప

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌లు పనిచేయడం లేదని, పాఠశాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని మండల పరిషత్ సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం తుగ్గలిలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ నాగప్ప అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ నాగప్ప, జడ్పీటీసీ పులికొండనాయక్ మాట్లాడుతూ గతంలో జరిగిన రీ సర్వేలో తప్పులను సరిచేయాలన్నారు. విధులకు సక్రమంగా హాజరుకాని ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తుగ్గలి ఎంపీటీసీ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వాటర్‌ప్లాంట్‌లకు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తేవాలన్నారు. మండల కో-ఆప్షన్ సభ్యులు చాంద్‌బాష మాట్లాడుతూ రాతన గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయాయని, వాటిని చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో విశ్వమోహన్, డిప్యూటీ తహసీల్దార్ నాగరాజు, వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, ఎంఈవో రామవెంకటేష్‌గౌడ్, పశువైద్యాధికారిణి ప్రాణహిత, ఈవోఆర్డీ శ్రీహరి, హౌసింగ్ డీఈఈ విజయకుమార్, ఏపీవో హేమసుందర్, పంచాయతీ కార్యదర్శి గోపాల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంబిక, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల కష్టాలను డిప్యూటి సీఎం దృష్టికి తీసుకెళ్లిన

# ప్రతాప్‌రెడ్డికి సత్కారం



బిర్రు ప్రతాప్‌రెడ్డిని సత్కరిస్తున్న ఎండిహళ్లి సర్పంచ్ సుధాకర్

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** గ్రామ సర్పంచ్‌లు ఎదుర్కోంటున్న కష్టాలను ఆంధ్రా రాష్ట్ర డిప్యూటీ సీఎం,పంచాయితీరాజ్ శాఖా మంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లిన పంచాయితీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డిని సర్పంచ్‌ల సంఘం డివిజనల్ అధ్యక్షుడు ఎండిహళ్లి సర్పంచ్ సుధాకర్ పూలమాలను వేసి సత్కరించారు.పవన్‌కల్యాణ్‌తో సమావేశమైన ప్రతాఫ్‌రెడ్డి మాట్లాడారు.గత వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిన నిధులను తిరగి గ్రామ సర్పంచ్‌ల ఖాతాల్లో వేయాలని,గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభలకు ఛైర్మనే సర్పంచ్‌లని సర్పంచ్‌లు లేకుండా సమావేశాలను నిర్వహిస్తున్నారని సర్పంచ్‌లను గౌరవ యించడంలేదని సర్పంచ్‌లు లేకుండా సమావేశాలు నిర్వహించరాదన్నారు. సర్పంచ్‌లకు గౌరవ వేతనం పెంచాలని మంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుధాకర్ కర్నూల్‌లో ప్రతాప్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు కృతజ్ఞలు తెలిపి సత్కరించారు.

# నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు



అఖిలాబేగం

**దొర్నిపాడు, మేజర్‌న్యూస్ :** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నేటి నుండి నవంబర్ 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి అఖిలా బేగం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14.11.2024 గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకల్లో భాగంగా బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన ఏర్పాటు, మాదక ద్రవ్యాలపై అవగాహన, పుస్తక పఠన ప్రాముఖ్యత , 16 తేదీన గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్.ఆర్ రంఘనాథం, శ్రీ నాగభూషనం, శ్రీ ఐ.ఎన్.జి వెంకటరమణయ్య మొదలైన వారిని స్మరించుట, 17వ తేదీన కవి సమ్మేళనాలు, సెమినార్‌లు, రచయితల సందేశాలు, 18న తేదీన పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచణ, వకృత్వ క్విజ్ మరియు క్రీడాపోటీలు , 19వ తేదీన మహిళలకు వివిధ కార్యక్రమములలో పోటీలు నిర్వహించుట, రంగవల్లి, అల్లికలు, 20వ తేదీన డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయ పఠనము వారోత్సవాల ముగింపు వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి అఖిలాబేగం, సిబ్బంది పాల్గొన్నారు.

# హౌసింగ్ అర్జీలపై విచారణ

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్:** స్పందన కార్యక్రమంలో ఇచ్చిన అర్జీల విచారణకు హౌసింగ్ డి.ఈ విజయ్ బాబు బుధవారం ఉయ్యాలవాడలో పర్యటించారు. గృహ నిర్మాణ లబ్దిదారులు పగిడ్యాల ఓబులమ్మ, నాగలక్ష్మీలు గత నెల 25వ తేదీ ఉయ్యాలవాడలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నిర్వహించిన ప్రజా పరిష్కార వేదికలో తమ సమస్యపై అర్జీ ఇచ్చారు. ఎన్.టి.ఆర్ గృహ నిర్మాణ బిల్లులు ఆలస్యమవుతున్నాయని ఫిర్యాదు చేయగా ఆయన విచారణ చేపట్టారు. అలాగే ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గత ప్రభుత్వ హాయంలో 9502 గృహాలు మంజూరు కాగా 5568 పూర్తి అయ్యాయని లబ్దిదారుల ఖాతాకు బిల్లులు జమ చేయడం జరిగిందన్నారు. ఇందులో 330 గృహాలు స్లాబ్ లెవెల్‌లో 1262 గృహాలు బేస్‌మట్టం లెవెల్, 393 గోడల లెవెల్‌కు నిర్మాణంలో ఉన్నాయన్నారు. బిల్లుల గురించి లబ్దిదారులు ఎలాంటి ఆందోళన చెందవద్దని డి.ఈ సూచించారు. డి.ఈ వెంట హౌసింగ్ ఎ.ఈ నరసింహ, వర్క్ ఇన్స్‌పెక్టర్ షబ్రక్ పాల్గొన్నారు.




# మోటార్ సైకిల్‌ల అపహరణ కేసులో నిందితుడు అరెస్ట్

## 8 మోటార్ సైకిళ్లు స్వాధీనం

## ప్రజలు తమ వాహనాల పట్ల జాగ్రత్తలు వహించండి



స్వాధీనం చేసుకున్న మోటార్ సైకిల్ ను పరిశీలిస్తున్న డిఎస్పి బృందం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మరియు పలు ప్రాంతాలలో జరిగిన వివిధ బైక్ దొంగతనాల కేసులో నిందితుడు శెట్టి లక్ష్మీ కుమార్ తో పాటు ఇరువురు బాల నేరస్తులను అరెస్టు చేసి 7,70,000 విలువచేసే 8 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆళ్లగడ్డ డి.ఎస్పీ రవికుమార్ తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణ స్టేషన్లో బుధవారం జరిగిన విలేఖర్ల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ పలు మోటార్ సైకిల్ల చోరీ కేసులలో వీరు నిందితులు అన్నారు. ఈ చోరీ కేసులో ఆళ్లగడ్డ మండలం నల్లవాగులపల్లె గ్రామానికి చెందిన వంశీ మరో నిందితుడని అతను పరారీలో ఉన్నాడన్నారు. అరెస్ట్ కాబడిన నిందితులను కోర్టులో హాజరు పరచడం జరుగుతుందన్నారు. ఈ కేసులో చక్కని ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. ప్రజలు తమ మోటార్ సైకిల్ లను పార్కింగ్ చేసినప్పుడు జాగ్రత్తలు వహించాలని, డైనమిక్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ రవికుమార్ సూచించారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ చిరంజీవి, పట్టణ ఎస్ఐ షేక్ నగీనా, సిబ్బంది పాల్గొన్నారు.

# కారు ఢీకొని బర్రె మృతి - ఒకరికి గాయాలు




**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని 40వ నెంబరు జాతీయ రహదారిపై నాయారా పెట్రోల్ బంకు సమీపంలో బుధవారం ప్రమాద వశాత్తు గెదెను కారు ఢీకొన్న - ప్రమాదంలో గెదె అక్కడికక్కడే మృతి చెందగా, ఓకరు గాయపడ్డారు. ఈ ప్రమాదంలో కారు రోడ్డు ప్రక్కనే ఉన్న గుంతలో పడింది. దీంతో కారు బాగా దెబ్బ తినింది. వివరాల్లోకి వెళితే డోన్ పట్టణానికి చెందిన కుటుంబ సభ్యులు మునిలక్ష్మీ, మునిరత్నం, లీలా కృష్ణ, కవితలు బుధవారం డోన్ నుండి బంధువుల ఇంటికి పుత్తూరుకు బయలు దేరారు. మార్గ మధ్యమంలో చాగలమర్రిలోని 40వ నెంబరు జాతీయ రహదారిపై కారుకు గెదె అడ్డు వచ్చి ఢీ కొంది. దీంతో గెదె అక్కడికక్కడే మృతి చెందగా కారు అదుపుతప్పి రోడ్డు ప్రక్కనే ఉన్న గుంతలోకి వెళ్ళింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న మునిలక్ష్మీ గాయపడగా ఆమేను 108 వాహనంలో స్థానిక కెరళ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మిగిలిన వారు సురక్షితంగా బయట పడ్డారు. ఈ ప్రమాదంలో కారు తీవ్రంగా దెబ్బతినింది. సమాచారం అందుకున్న పోలీసులు కేసును విచారిస్తున్నారు.

# పంచాయతీ కార్మికురాలు మృతి

## - 10వేలు ఆర్థికసహాయం



ఆర్థిసహాయం అందజేస్తున్న పంచాయితీ అధికారులు

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో పంచాయితీ పారుశుద్ధ్య కార్మికురాలు బుర్ర లక్ష్మి అనారోగ్యంతో మృతిచెందిింది. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ అయ్యమ్మ, పంచాయితీ కార్యదర్శి తిరుమలేశ్వరెడ్డి, మాణిక్యరాజు మృతదేహానికి పూలమావేసి నివాళులర్పించారు. బుర్ర లక్ష్మి గత కొన్నిరోజులుగా అనారోగ్యానికి గురై మంగళవారం మృతిచెందిింది. దీనితో ఆ కుటుంబానికి 10వేల రూపాయలను ఆర్థికసహాయంను అందజేశారు. అలాగే పంచాయితీ కార్మికులు కూడా ఆమె మృతిదేహానికి పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రాజేష్, వార్డు మెంబర్లు వక్రాణి వెంకటేశులు, ఈరన్న పాల్గొన్నారు.

పేదల ఇంటి నిర్మాణానికి

# రూ. 5లక్షలు మంజూరు చేయాలి

- సిపిఐ తాలుకా కార్యదర్శి టి. ప్రతాప్
- 18వ తేదిన సచివాలయ ముట్టడిని జయప్రదం చేయండి




సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు ప్రతాప్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పేదలకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో 3సెంట్ల ఇంటి స్థలాన్ని కేటాయించి నిర్మాణానికి రూ. 5లక్షలు మంజూరు చే యాలని సిపిఐ తాలుకా కార్యదర్శి టి. ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ ఇంటిస్థలం, ఇల్లు లేక ఎంతో మంది పేద ప్రజలు బాడుగ ఇళ్ళలలో జీవనం సాగిస్తు బాడుగ కట్టేందుకు కూడా స్థోమత లేక దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని అన్నారు. పేద ప్రజలకు పట్టణంలో రెండు సెంట్ల స్థలాన్ని, గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్ల స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మించుకునేందుకు రూ. 5 లక్షలు ప్రభుత్వం కేటాయించాలని అన్నారు. గత ప్రభుత్వంలో పేదలకు ఇళ్లు మంజూరు చేసినప్పటికి రూ. 180 లక్షలతో కేటాయించడం వల్ల పేదలు ఇంటి నిర్మాణాన్ని చేపట్టలేక పోయారని, ఇప్పటి ప్రభుత్వం స్పందించి పేదలను దృష్టిలో ఉంచుకొని పేద సొంతింటి కలను నిజం చేయాలని కోకారు. ఈనెల 18న ఇంటి స్థలాల కేటాయింపు, నిర్మాణాలకు మంజూరు చేసే మొత్తాన్ని పెంచాలని కోరుతూ సచివాలయాల ముట్టడం కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ అహ్మద్ హుశేన్, ఎఐటియుసి నాయకులు చాంద్‌బాష, లాలు, మాబాష, షబ్బీర్, రసూల్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగర కమిషనర్ ఎస్.రవీంద్రబాబు తెలిపారు. బుధవారం నగర పాలక అధికారులు, పోలీసు అధికారులతో కలిసి గాయత్రి ఎస్టేట్, రాజ్‌విహార్, ప్రభుత్వాసుపత్రి, ఆనంద్ థియేటర్ ప్రాంతాల్లో పర్యటించారు. వీటితోపాటు కేసీ కెనాల్ వద్ద శుక్రవారం నిర్వహించనున్న కార్తీక దీపోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను పాతక్రిష్ణానగర్ రైల్వేబ్రిడ్జి ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ నివారణకు సంబంధించి రహదారుల భద్రత కమిటీ సూచనల మేరకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. గాయత్రి ఎస్టేట్ కూడలి వెడల్పు తగ్గింపు, రాజ్‌విహార్‌లో వాటర్ ఫౌంటేన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వాసుపత్రి వద్ద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, ఆనంద్ థియేటర్ వద్ద మరో కూడలి ఏర్పాటుకు ప్రతిపాదనలు ఏర్పాటు చేయాలని సూచించారు. తద్వారా బస్టాండు వైపు నుంచి వచ్చే వాహనాలు కిసాన్‌ఘాట్, వినాయకఘాట్ వైపు మళ్లించవచ్చన్నారు. ఫలితంగా రాజ్‌విహార్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని వివరించారు. కేసీ కెనాల్ వినాయక్‌ఘాట్ వద్ద శుక్రవారం జరిగే కార్తీక దీపోత్సవానికి సంబంధించి పకడ్బందీగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పాతక్రిష్ణానగర్ రైల్వే బ్రిడ్జి వద్ద మురుగుకాలువ నీరు బ్రిడ్జి కింద చేరుతున్న విషయం తెలిసిన వెంటనే పరిశీలించి వారంలోపు ఆ సమస్యకు శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌వో విశ్వేశ్వరరెడ్డి, సీఈలు మున్నురుద్దీన్, హుసేన్, ఎంఈ సత్యనారాయణ, డీఈలు మనోహర్‌రెడ్డి, క్రిష్ణలత, సర్వేయర్ విజయకుమార్, బిల్డింగ్ సూపర్‌వైజర్‌దామోదర్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు అంజాద్‌బాషా, దివాకర్‌నాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అనిల్ పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న దృశ్యం

ఎంపీ బస్తిపాటి నాగరాజును సన్మానించిన

## కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కురువ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లుగా నూతనంగా ఎన్నికైన రామక్రిష్ణ, వెంకటరాముడులు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని ఎంపీ కార్యాలయంలో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా తమకు కురువ కార్పొరేషన్‌లో డైరెక్టర్ పదవులు రావడానికి సహకరించిన ఎంపీకి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.



ఎంపీని సన్మానిస్తున్న దృశ్యం

## 14న రాష్ట్ర ఇంటర్ స్కూల్ బ్యాండ్ పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని మాంటిస్సోరి ఇండస్ పాఠశాలలో ఈ నెల 14న రాష్ట్ర ఇంటర్ స్కూల్ బ్యాండ్ పోటీలు నిర్వహిస్తున్నారు. సమగ్ర శిక్ష స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథులుగా సమగ్ర శిక్ష రాష్ట్ర సంచాలకులు బి.శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష హాజరుకానున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన స్కూల్ బ్యాండ్ జట్లు సౌత్‌జోన్ పోటీల్లో పాల్గొననున్నారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో డీపీఓ పూజలు



మహానంది క్షేత్రంలో డీపీఓకు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది అనంతపూర్ జిల్లా పంచాయితీ అధికారి నాగరాజు నాయుడు కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. బుధవారం క్షేత్రంకు వచ్చిన వీరికి ఆలయ మర్యాదలతో ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు స్వాగతం నిర్వహించారు. అనంతరం వారు శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామివార్లకు అభిషేకార్చన పూజలు నిర్వహించారు. వేద పండితులు హనుమంతు శర్మ ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేయగా అధికారులు శేష వస్త్రంతో, జ్ఞాపికతో సత్కరించారు. వీరివెంట కార్యదర్శి నాగ సంజీవరావు, అటెండర్ జాకీర్ పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి జయంతి వేడుకలు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** శ్రీశ్రీశ్రీ జగద్గురు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 416వ జయంతి వేడుకలు నంద్యాల రహదారిలోని వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ప్రథమ పీఠం నేలమఠం నందు వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ బ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించడం జరిగింది. కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అలాగే స్వామి వారి పల్లకీ సేవను వైభవంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నప్రసాదం భక్తులు స్వీకరించారు.



స్వామి వారి జయంతి వేడుకలు

## భక్తి శ్రద్ధలతో క్షీరాబ్ధి ద్వాదశి

ఉయ్యాలవాడమేజర్,న్యూస్: మండల కేంద్రంతోపాటు పరిసర గ్రామాల్లో క్షీరాబ్ధి ద్వాదశి వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాలయం, కోదండ రామాలయం, వీరభద్రాలయం, బసవన్న గుడి దగ్గర, సామూహిక భగవద్గీత పారాయణం, తెల్లవారే వరకు భజనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయంలో నంది అవార్డు గ్రహీత సుదర్శన్ ఆచారిని శివాలయం భజన సంఘం సభ్యులు రమణయ్య, వెంకటరామిరెడ్డి ఘనంగా సన్మానించారు. కార్తీక మాసంలో వచ్చే ఈ ఏకాదశిని చతుర్మాస దీక్షకు ముగింపుగా పేర్కొంటారు. ఈ సందర్భంగా అన్ని దేవాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## పెరుగుతున్న షుగర్ వ్యాధి

### - కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ ఇంటర్నల్ మెడిసిన్ డాక్టర్ సి.గోపినాథ్‌రెడ్డి

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం షుగర్ వ్యాధి పెరుగుతుందని కర్నూలు కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ ఇంటర్నల్ మెడిసినల్ డాక్టర్ సి.గోపినాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా 537మిలియన్లకుపైగా ప్రజలు మధుమేహంతో బాధపడుతున్నారన్నారు. ప్రతి ముగ్గురిలో ఇద్దరు వ్యాధిగ్రస్తులు మధ్యస్థ ఆదాయ దేశాల్లో నివసిస్తున్నారన్నారు. మధుమేహంతో బాధపడుతున్న వారిలో సుమారు 50మందికి వారి పరిస్థితి తెలియదన్నారు. మధుమేహం ఉన్న వ్యక్తులు వారి ఆరోగ్య పరిస్థితి గురించి నిరంతరం జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందన్నారు. ప్రతి సంవత్సరం మధుమేహ దినోత్సవం ఒక నిర్దిష్ట థీమ్ ఆధారంగా జరుగుతుందన్నారు. 2024కి థీమ్ బారియర్స్ బ్రేకింగ్, గ్యాప్స్ బ్రిడ్జింగ్‌గా నిర్ణయించినట్లు తెలిపారు. అందరికీ సమాన, సమగ్ర, అనుకూలమైన, నాణ్యమైన చికిత్స అనిన వర్గాల ప్రజలకు తారతమ్యం లేకుండా చేరువయ్యేలా చేయడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు.



డాక్టర్ సి.గోపినాథ్‌రెడ్డి

## గుంజలపాడులో పొలం పిలుస్తోంది



రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి మురళీక్రిష్ణ

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్:** మండలంలోని గుంజలపాడు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయాధికారి మురళీక్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వికసిత ఆంధ్ర కోవెలకుంట్ల వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలో 40వేల హెక్టార్లలో సాగు అయ్యే శనగ పంటకు ముందు ఖరీఫ్‌లో స్వల్పకాలిక రకాలైన కొర్రలు, మినుము, పెసర తదితర పంటలు సాగుచేసి దిగుబడిని పెంచాలని రైతులకు సూచించారు. 2025 నందు అధిక ఆదాయం పొందాలని రైతులకు సూచించారు. రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. రబీలో గ్రామం యూనిట్లుగా శనగపంట, వరి, జొన్న, మినుము పంటలు, మండల యూనిట్లుగా వేరుశనగ, ఉల్లి పంటలను సాగు చేయాలని జిల్లా యూనిట్‌గా దిగుబడి ఆధారిత పంటల భీమా నందు నోటిఫై చేయడం జరిగిందన్నారు. రైతులు ఈ పంటలకు సంబంధించిన రబీ పంటల భీమా ప్రీమియం రైతులు స్వచ్ఛందంగా బ్యాంకులకు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, వ్యవసాయ అధికారులు నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో చంద్రబాబునాయుడు దంపతులు

**ఓర్వకల్లు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కాలబుగ్గలో వెలసిన శ్రీ బుగ్గ రామేశ్వర స్వామిని కర్నూలు రూరల్ సీఐ చంద్రబాబునాయుడు దంపతులు బుధవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో మద్దిలేటి, అర్చకులు కల్లే లక్ష్మీనారాయణ శర్మ స్వాగతం పలికారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన అనంతరం సీఐ దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారిని స్వామి శేష వస్త్రంతో సత్కరించి వేద పండితులు ఆశీర్వచనం అందించారు. ఈవో మద్దిలేటి స్వామి వారి ప్రసాదం అందించారు.



## ఆ ముగ్గురంటే హడల్..

- రాత్రి కర్ణాటక మద్యం సరఫరా
- పగలు ఊర్లో మహిళలపై లైంగిక దాడులు
- 24గంటలు మద్యం మత్తులోనే
- తాగడం జల్సాలు చేయడం

**కోసిగి, మేజర్‌న్యూస్:** గ్రామంలో ఉన్నతమైన పదవిలో ఉంటూ ప్రజలకు సేవచేయాల్సింది పోయి సర్పంచ్ హోదాలో కర్ణాటక మద్యం సరఫరాచేయడం, పగలు మద్యం మత్తులో మునిగితేలడం కనిపించిన మహిళలపై ఇష్టానుసారంగా వ్యవహరించడం వంటి వెకిలిచేష్టలకు ఈ ఇద్దరు యువకులు తోడుకావడంతో వారు పేర్లు చెబితే కడదొడ్డి గ్రామంలో మహిళలు హడలెత్తిపోతున్నారు. గ్రామ సర్పంచ్ అయిన ఉసేనితోపాటు వినోద్, మజ్జిగ సూరి రాత్రి అయితే తుంగభద్రనదిపై పడవలో రాత్రి కర్ణాటక ప్రాంతానికి వెళ్లి అక్కడ కర్ణాటక మద్యాన్ని ఉదయం వరకు సరఫరాచేసి కర్ణాటక మద్యం అమ్మకం దారులకు సరఫరా చేసుకొని మిగిలిన డబ్బుతో జల్సాలకు అలవాటుపడ్డారు. రాత్రంతా కర్ణాటక మద్యం సరఫరాచేస్తూ ఉదయం కొంతసేపు విశ్రాంతి తీసుకొని మధ్యాహ్నం అయితే మద్యం తాగి మహిళలను టార్గెట్ చేసుకొని మహిళలపై ఇష్టానుసారంగా వ్యవహరించేవరాని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కొన్ని సందర్భాలలో మహిళలపై బలాత్కరించడం, బలవంతం చేయడం వంటి సంఘటనలు కూడా గ్రామంలో చోటుచేసుకునేదన్నారు. ఎక్కడ మహిలలు కుటుంబ గౌరవం పోతుందన్న బాధతో మహిళలు మింగలేక, కక్కలేక బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారని మహిళలు వాపోతున్నారు. ఈ ముగ్గురిపై ఎన్నోసార్లు మహిళలకు సంబంధించిన పంచాయితీలు కూడా జరిగాయని, వారిని ఎదిరించేవారు ఎవరూలేరని ఏమి చేయలేక గ్రామంలో ఉన్నామన్నారు. కావున వారి ముగ్గురు పేర్లు చెబితే గ్రామ హడలిపోతుందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇలాంటివారిపై ఇప్పటికైనా కఠినచర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు విద్యలో రాయితీ



డీఈవోను కలిసి ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** వర్కింగ్ జుర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో కడుతున్న ఫీజులో 50శాతం రాయితీ కల్పించాలని ఇటీవల కలెక్టర్ ఆంజాద్‌బాష వినతిపత్రం అందజేశారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షుడు శివకుమార్ అధ్యక్షతన జిలాల్ల కన్వీనర్ నాగేంద్ర, నగర సహాయ కార్యదర్శి సునిల్‌కుమార్, నగర నాయకులు బ్రహ్మయ్య, విజయకిరణ్, ఎర్రమల, నర్సిరెడ్డి, సుందర్‌రాజులు కర్నూలు డీఈవో శామ్యూలపాల్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిఆపరు. అనంతరం జర్నలిస్టు పిల్లల విద్య ఫీజు రాయితీపై చర్చించారు. త్వరలో కలెక్టర్ ఆదేశానుసారం ఉత్తర్వులు ఇస్తామని డీఈవో హామీ ఇచ్చారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ పోరాట ఫలితంగానే త్వరలోనే ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు విద్యుతలో ఫీజు రాయితీ అదనుంది.

## నష్టపరిహారం చెల్లించాలి



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** పరిశ్రమ కోసం భూముల కోల్పోయిన రైతులకు ఎకరాకు 20 లక్షల రూపాయలు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాగన్న అన్నారు. సిపిఎం పార్టీ చేపట్టిన ప్రజా సమస్యలపై పారి యాత్ర మూడవరోజు గుట్టపాడు,కొంతలపాడు ,ఉయ్యాలవాడ,శకునాల, గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో పరిశ్రమల ఏర్పాటుకు వేలాది ఎకరాలను ఏపీఐఐసీ పేరుతో తీసుకోవడం జరిగిందని భూములు కోల్పోయిన రైతులకు నేటికీ నష్టపరిహారం అందక ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము ఉన్నతాధికారులు స్పందించి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు 14వ తేదీ ప్రజా సమస్యలపై కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాలు రైతులు కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల్ నాయకులు చంద్రబాబు నాయుడు ఎస్ మధుసూదన్ మద్దిలేటి చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన వారు మీకు పాఠాలు చెబుతారు



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

**కర్నూలు క్రైమ్, మేజర్ న్యూస్:** మరణించిన వ్యక్తులు మీకు పాఠాలు చెబుతారని కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టినరసమ్మ అన్నారు. బుధవారం కేఎంసీలో మొదటి సంవత్సరం విద్యార్థులకు అనాటమీ డిపార్ట్‌మెంట్‌లో కేడావరిక్ ఓథ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యవిద్యార్థులకు మృతదేహాలే మొదటి గురువులు అన్నారు. అందుకే అనాటమీ విభాగంలో ఇక్కడ మరణించిన వారు జీవించి ఉన్న వారికి పాఠాలు చెబుతారు అని రాసి ఉంటుందన్నారు. కళాశాలకు మృతదేహాలు ఇచ్చిన వారి కుటుంబ సభ్యులకు వైద్యావిద్యార్థులు కృతజ్ఞతలు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ హరిచరణ్, డాక్టర్లు సాయిసుధీర్, రేణుకదేవి, విజయానంద్‌బాబు, అనాటమీ హెచ్‌ఓడీ డాక్టర్ శోభారాణి, అసోసియేట్‌లు ప్రశాంతి, సోమశేఖర్, విజయలక్ష్మిదేవి, అపర్ణ, సోనార్షూన్సీ పాల్గొన్నారు.

## బాపురంలో సిసి రోడ్డు పనులకు భూమి పూజ



సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న టీడీపీ నాయకులు ఉమాకాంత్ స్వామి

**హాలహర్వి,మేజర్ న్యూస్...** హాలహర్వి మండలం బాపురం గ్రామంలో పల్లె పండుగ లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా బాపురం, పచ్చారు పల్లె గ్రామాల్లో సిసి రోడ్డు పనులకు టీడీపి మండల కన్వీనర్ సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో గుండయ్య స్వామి, ఉమాకాంత్ స్వామి,నాగేంద్ర,పాల్ రెడ్డి లు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారని అందులో భాగంగా ప్రతి గ్రామంలో 20 లక్షలతో సిసి రోడ్లు,డ్రైనేజీ పనులు చేపడుతామని అన్నారు.గత ఐదేళ్ల లో ఒక్క సిసి రోడ్డు వేయని వైసీపీ నాయకులు ఇప్పుడు సోషల్ మీడియాలో లేనిపోని పోస్టులు పెడుతున్నారని అన్నారు.వైసిపి ఎమ్మెల్యేలు గెలిచి ఇంట్లో కూర్చోవడానికి ప్రజలు ఓటు వేయలేదన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మీ నారాయణ, నాగరాజు లు పాల్గొన్నారు.

## నేడు ధ్వజ స్తంభం ప్రతిష్టాపన

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కన్నమడకల గ్రామంలోని కొత్త బిల్డింగ్ లోని రామాలయం లో నేడు ధ్వజస్తంభం ప్రతిష్టిస్తున్నట్లు దేవాదాయ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి బుధవారం తెలిపారు. కావున గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు.

# గురజాలలో సినీ దర్శకులు జి.నాగేశ్వరరెడ్డి

★ రచయితలు భవాని, నివాస్‌లతో పాటు నిర్మాత అగ్రహారం నాగిరెడ్డి

★ సినీ నిర్మాత రూపా జగదీష్ ఇంట పెళ్లి సందడి

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రాయలసీమ ముఖద్వారం కర్నూలు జిల్లా వాసిగా సినీ రంగంలో 20 సినిమాలకు దర్శకత్వం వహించిన దర్శకరత్న , హాస్యకథా చిత్ర దర్శకులు జి నాగేశ్వరరెడ్డి బుదవారం నందవరం మండలం తుంగభద్ర తీరాన కోవెల అయిన ప్రసిద్ధ శైవ క్షేత్రం గురజాల శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనం మంగళవారం తన సహచర కథా రచయితలు,భవాని, నివాస్ లతో పాటు ఆప్త మిత్రులలో ఒకరైన సినీ నిర్మాత అగ్రహారం నాగిరెడ్డితో కలిసి ఆలయంలోని పంచ శివలింగాల దర్శించుకున్నారు. .స్థానిక దర్శకులుగా సినీ పరిశ్రమలో ప్రేక్షకులకు ఎంటర్‌టైన్ అందించే నవరసాలు వడ్డించి, హాస్యం పండించిన చిత్రాలతో వెండితెరపై సినీ ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసిన దర్శకులు జి నాగేశ్వరరెడ్డి త్వరలో మరో చిత్రం రూపొందించ నున్నట్టు ఇక్కడి తన సహచరులతో ముచ్చటించారు.. అంతకు ముందు ఎమ్మిగనూరు



గురజాలలో సినీ దర్శకులు, నిర్మాత, రచయితలు



విశాల గార్డెన్‌లో సినీ నిర్మాత రూపా జగదీష్ కుమార్తె వివాహ వేడుక

పట్టణ శివారులోని విశాల గార్డెన్‌లో సినీ నిర్మాత విశ్రాంత పోలీస్ అయిన రూపా జగదీస్ ఏకైక కుమార్తె ఐ. కుసుమ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన జంట అయిన కుసుమ, హౌనిత్య లను పెళ్లి మండపంలో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మిత్రులు రూపా జగదీష్ ఇంట్లో జరుగుతున్న వివాహ వేడుకలకు వచ్చిన సందర్భంగా గురజాల గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయ దర్శన చేసుకోవడం జరిగిందన్నారు. ఇక్కడ కొలువైన పంచ లింగాల రూపంలో పరమేశ్వరుని దర్శనం కలిగింద న్నారు. తుంగభద్ర సెలయేటి పరవళ్లు, పచ్చటి పంట పొలాలు వారికి ఎంతో ఆహ్లాదాన్ని ఇచ్చాయన్నారు. గురజాల ఆలయంలో ఆలయ పూజారి హంపి స్వామి వారికి శ్రీ రాముడు ప్రతిష్టించిన ఇసుక లింగంతో పాటు కాశీ భీమ, పార్థ, దర్మ లింగాల దర్శనం కల్పించి అభిషేకం, అర్చన, మంగళహారతి పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆయన ,ఫల, పుష్ప, మంత్రాక్షితలు అందించి ఆశీర్వదించారు.

### సచివాలయంపై నవరత్నాల" లోగో " తొలగించిన

## తెలుగు తమ్ముళ్లు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలం పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో గత వైసిపి ప్రభుత్వం లో నిర్మించిన సచివాలయం పై ఉన్న నవరత్నాల లోగో ను తెలుగు తమ్ముళ్లు తొలగించారు.సచివాలయం పై ఉన్న నవరత్నాలలోగో ను తొలగించిన విషయం తెలుసుకున్న వైసిపి నాయకులు ఎవరు తొలగించారని విషయం తెలుసుకొని తొలగించిన టిడిపి నాయకులను వైసీపీ నాయకులు అడగగా మాకు పైనుంచి ఒత్తిడి ఉందంటూ ఒత్తిళ్ళ మేరకే పగలగొట్టడం జరిగిందని సమాధానం ఇచ్చారని అన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా నవరత్నాలను పేదలకు అందించడం జరిగిందని సచివాలయం పై




ఉన్న నవరత్నాల లోగోను తొలగించడం టిడిపి నాయకుల దుర్మార్గమైన చర్యఅని వైసిపి నాయకులు అన్నారు.ఇలా చేయడం వలన గ్రామంలోని ప్రజలు ప్రశాంతమైన గ్రామంలో రాజకీయ పోరుతో గొడవలు సృష్టించేలా చేయడం సరైన పని కాదని ప్రజలు ఆగ్రహించుకుంటున్నారు.

# వైఎస్ జగనన్నను కలిసిన ఎమ్మెల్యే విరుపాక్షి, వైకుంఠం మల్లికార్జున



జగనన్నతో వైకుంఠం మల్లికార్జున, ఎమ్మెల్యే విరుపాక్షి, చంద్ర శేఖర్‌లు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని విజయవాడలో ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆధ్వర్యంలో వైసీపీ సీనియర్ నాయకులు వైకుంఠం మల్లికార్జున,యువ నాయకులు బుసినే చంద్ర శేఖర్ లు కలిసి పుష్పగుచ్ఛం అందించారు.ఈ సందర్భంగా వైఎస్ జగనన్న వారికి ఆలూరు లో పార్టీని బలోపేతం చేయాలని త్వరలో గ్రామ, మండల,జిల్లా,రాష్ట్ర కమిటీలు వేస్తామని పార్టీ కోసం కృషి చేసిన వారికి గుర్తింపు ఇస్తామని అన్నారు. ప్రస్తుతం టీడీపీ పార్టీ వైసీపీ సోషల్ మీడియా వర్కర్లను టార్గెట్ చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని వారికి వైసిపి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. పోలీసులు అత్యుత్సాహం చూపితే మా ప్రభుత్వం వచ్చాక ఎక్కడున్నా వదలి పెట్టమని అన్నారు.ఇప్పటికే పార్టీ కోసం కష్టపడ్డ వారికి అండగా నిలుస్తుందని అన్నారు. అలాగే ఎమ్మెల్యే విరుపాక్షి కి అండగా ఉండాలని జిల్లాలో బిసి నాయకుడిగా మంచి గుర్తింపు ఉందని వైసిపి అధినేత జగన్ కితాబు ఇచ్చినట్లు తెలిపారు.

# నేటి నుండి 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆలూరు మండలంలో నేటి నుండి వారం రోజుల పాటు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి విజయ భాస్కర్ తెలిపారు.ఈ సందర్భంగా మండల ఈఓ ఆర్డీ,ప్రభాకర్, ఎంఈఓ కోమల దేవి, మొలగవల్లి సర్పంచ్ మోహన్ రాజ్, కార్యదర్శి లు రామాంజనేయులు, వెంకట నాయుడు,చేతుల మీదుగా గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లను విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నేటి నుండి అనగా 14 వతేది నుండి 20 వతేది వరకు మొలగవల్లి, ఆలూరు శాఖా గ్రంథాలయాల నందు 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ వారోత్సవాల నందు పాఠకులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.వారోత్సవాల నందు ప్రతి రోజు(బాలల



గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లను విడుదల చేస్తున్న ఇంచార్జ్ ఈఓ ఆర్డీ ప్రభాకర్

దినోత్సవం,పుస్తక ప్రదర్శన,వ్యాసరచన, క్విజ్, వ్రకృత్వ,క్రీడల పోటీలు మరియు మహిళా దినోత్సవం వంటి కార్ర్యమాలతో వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కావున ప్రజలు అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొని వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

# SSC, RRB, PSC Police, Bank Exams
# REASONING ODD MAN OUT

(గత సంచిక తరువాయి.....)

**67. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. DGP (729) బి. IGP (1024)
సి. DIG (400) డి. SI (748)

జవాబు :

ఎ. DGP (729) --> As per Alphabets, D place is 4, G Place is 7, P Place is 16
DGP=4+7+16=27
$(27)^2$=27x27=729

బి. IGP (1024) --> As per Alphabets, I place is 9, G place is 7, P Place is 16.
IGP=9+7+16=32
$(32)^2$=32x32=1024

సి. DIG (400) -- > As per alphabets, D place is 4, I place is 9, G place is 7.
DIG =4+9+7=20
$(20)^2$=20x20=400

డి. SI (748) --> as per Alphabets, S place is 19, I place is 9
SI = 19+9=28
$(28)^2$=28x28=784. కాని లెక్క ప్రకార్ 748 రావాలి. ఇది భిన్నమైనది.

**68. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. W(25)R బి. N(4)M
సి. I(49)B డి. S(100)I

జవాబు :

ఎ. W(25)R --> as per Alphabets, W place is 23, R Place is 18
W-R = 23-18=5.
$5^2$ =25

బి. N(4)M --> as per Alphabets, N place is 14, M place is 13
N-M=14=13=1
$1^2$ =1. కాని లెక్క ప్రకారం 4 రావాలి. కాబట్టి ఇది భిన్నమైనది.

సి. I(49)B--> as per Alphabets, I place is 9, B place is 2
I-B =9-2=7
$7^2$ =49

S(100)I ----> as per Alphabets, S place is 19, I place is 9.
S-I=19-9=10
$10^2$=100

## భిన్న పరీక్ష

**69. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. నిబంధన 352 బి. నిబంధన 360
సి. నిబంధన 356 డి. నిబంధన 368

జవాబు :

నిబంధన 368 రాజ్యాంగపు సవరణ విధానం తెలుపును. ఇది భిన్నమైనది. మిగిలినవి 352, 360, 356 ఎమర్జెన్సీలకు సంబంధించి రాష్ట్రపతి అధికారాలు.

**70. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. భూమి బి. చంద్రుడు
సి. బృహస్పతి డి. శుక్రుడు

జవాబు :

ఎ.భూమి – గ్రహం
బి. చంద్రుడు – గ్రహం కాదు. ఇది భిన్నమైనది.
సి. బృహస్పతి – గ్రహం
డి. శుక్రుడు – గ్రహం.

**71. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. 173 బి. 263
సి. 284 డి. 362

జవాబు :

ఎ. 173 సంఖ్యను విడివిడిగా కూడితే 1+7+3=11 అవుతుంది.
బి. 263 సంఖ్యను విడివిడిగా కూడితే 2+6+3=11 అవుతుంది.
సి. 284 సంఖ్యలోని అంకెలను విడివిడిగా కూడితే 2+8+4=14 అవుతుంది. లెక్క ప్రకారం 11 రావాలి. కాబట్టి ఇది భిన్నమైనది.
డి. 362 సంఖ్యలోని అంకెలను విడివిడిగా రాసి కూడితే 3+6+2=11.

**72. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. 3229 బి. 4127
సి. 5218 డి. 7018

జవాబు :

ఎ. 3229 సంఖ్యను విడివిడిగా రాసి కూడాలి. 3+2+2+9=16 అవుతుంది.
బి. 4127 సంఖ్యలోని అంకెలను విడిగా రాసి కూడగా 4+1+2+7=14 కాని లెక్క ప్రకారం 16 రావాలి. ఇది భిన్నమైనది.
సి. 5218 లోని అంకెలను కూడగా 5+2+1+8=16 అవుతుంది.
డి. 7018 సంఖ్యలోని అంకెలను రాసి కూడగా 7+0+1+8=16 అవుతుంది.

**73. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. NMLK బి. RQPO
సి. UTSR డి. WXUV

ఎ. NMLK ఇచ్చిన Alphabets ను reverse లో రాయగా NMLK --> KLMN అవుతుంది. వరుసగా ఉన్నాయి.
బి. RQPO ఇచ్చిన Alphabets ను reverse లో రాయగా RQPO --> OPQR అవుతుంది. వరుసగా ఉన్నాయి.
సి. UTSR ఇచ్చిన Alphabets ను reverse లో రాయగా UTSR--> RSTU అవుతుంది. వరుసగా ఉన్నాయి.
డి. WXUV ఇచ్చిన Alphabets ను reverse లో రాయగా WXUV--> VUXW ఇవి వరుసక్రమంలో లేవు. అందువల్ల ఇది భిన్నమైనది.



Dr.M.Reddi Ramu,
Professor
Viswam Engineering College, Madanapalli

# డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



(గత సంచిక తరువాయి.....)

**18. క్రింది ఖండాలను ఆరోహణ క్రమంలో అమర్చండి.**

1. దక్షిణ అమెరికా, ఉత్తర అమెరికా, ఆఫ్రికా, ఆసియా
2. ఆసియా, ఆఫ్రికా, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా
3. ఆస్ట్రేలియా, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, ఆఫ్రికా
4. ఉత్తర అమెరికా, యూరప్, ఆఫ్రికా, ఆస్ట్రేలియా

**19. క్రింది వానిలో పశ్చిమార్థ గోళంలో లేని ఖండాలను గుర్తించండి.**

1. ఉత్తర అమెరికా 2. యూరప్
3. ఆఫ్రికా 4. ఆసియా

**20. క్రింది వాటిలో రేఖాంశాల గురించి సరైన వాక్యాన్ని గుర్తించండి.**

ఎ. రేఖాంశం పటం పొడవును లేదా ఎత్తును సూచిస్తుంది.
బి. రేఖాంశాలు పూర్తి వృత్తాలు కాదు.
సి. ప్రతి రేఖాంశం ప్రతి అక్షాంశాన్ని ఛేదిస్తుంది.
డి. రేఖాంశాలను మెరిడియన్లు అని కూడా అంటారు.

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**21. క్రింది వాటిని జతపరుచుము.**


1. $66^0\ ^1/_2$ ఉత్తర అక్షాంశం ఎ. అంతర్జాతీయ దినరేఖ
2. $66^0\ ^1/_2$ దక్షిణ అక్షాంశం బి. ఆర్కిటిక్ వలయం
3. $180^0$ తూర్పు పడమర రేఖాంశం సి. ఉత్తర ధృవం
4. $90^0$ ఉత్తర అక్షాంశం డి. అంటార్కిటిక్ వలయం

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
4. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

**22. ఆకాశం పైనుండి చూస్తే సూర్యకాంతి పడే భాగాన్ని ఏమంటారు?**

1. ఇతివృత్తం 2. ప్రకాశవృత్తం
3. ప్రకాశవంతమైన ప్రాంతం 4. దీర్ఘమైన వృత్తం

**23. భూ కేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవారు ఎవరు?**




1. టాలమీ
2. నికోలస్ కోపర్నికస్ 3. ఇమ్మాన్యుయల్ కాంట్
4. జీన్స్ & జెఫ్రిన్

**24. క్రింది వాటిని పరిశీలింపుము**

ప్రతిపాదన (ఎ) : రేఖాంశాలను మధ్యాహ్న రేఖలని కూడా అంటారు.
కారణం (ఆర్) : రేఖాంశాలను మెరిడియన్స్ అంటారు. మెరిడియన్లు అనగా మధ్యాహ్నం.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**25. లారేషియా మరియు గోండ్వానా భూ భాగాలను వేరు చేస్తున్నటువంటి దానిని గుర్తించుము.**

ఎ. హిమాలయాలు బి. టెథిస్ సముద్రం
సి. అంటార్కిటికా డి. ఆర్కిటిక్

1. ఎ మాత్రమే 2. ఎ మరియు బి
3. బి మరియు సి 4. ఎ మరియు డి

**26. క్రింది వాటిని జతపరుచుము**

1. భూ కేంద్రక సిద్ధాంతము ఎ. ఇమాన్యుల్ కాంట్
2. సూర్యకేంద్రక సిద్ధాంతము బి. ఆల్ఫ్రెడ్ వెజినర్
3. ఖండచలన సిద్ధాంతము సి. నికోలస్ కోపర్నికస్
4. వాయు పరికల్పన సిద్ధాంతము డి. టాలెమి

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

**27. క్రింది వానిలో సరైన అంశాలను గుర్తించండి.**

ఎ. సూర్యుడు చుట్టూ భూమి గంటకు 1,07,200 కి.మీ. వేగంతో తిరుగుతుంది.
బి. భూమి కేంద్రము 6000 కి.మీ. పైన ఉంటుంది.
సి. భూమి మొత్తం ఘనపరిమాణంలో భూ ప్రావారం 16%
డి. సూర్యుడికి భూమికి సగటు దూరం 147 మిలియన్ చ. కి.మీ.

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**28. క్రింది అంశాల వాస్తవికతను గుర్తించుము.**

ఎ. మానవ చరిత్ర అంతా పసుపుపచ్చ వృత్తంలోని చిన్న చుక్కల్లో జరిగిందని కార్ల గాన్ పేర్కొన్నారు.
బి. అంతరిక్షం నుండి భూమిని తీసిన ఫోటోను పాలిపోయిన నీలం చుక్క అంటారు.

1. ఎ మరియు బి రెండూ నిజమైనవి.
2. ఎ తప్పు మరియు బి నిజమైనది.
3. ఎ నిజమైనది కాని బి తప్పు
4. ఎ మరియు బి రెండూ తప్పు

**29. భూమిని ప్రధానంగా ఎన్ని పొరలుగా విభజించవచ్చు?**

ఎ. భూ పటాలము బి. భూ ప్రావరం
సి. భూ కేంద్ర మండలం

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ మరియు సి

**30. క్రింది వాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి.**

1. డిగ్రీలను ( 0 ) లలో తెలియజేస్తారు.
2. నిమిషాలను ( ׀ ) లలో తెలియజేస్తారు.
3. సెకండ్లను ( ׀׀ ) లలో తెలియజేస్తారు.
4. ఉష్ణోగ్రతను ( = ) లలో తెలియజేస్తారు.

**జవాబులు :**

18)1, 19)4, 20)4, 21)3, 22)2, 23)1, 24)1, 25)2, 26)3, 27)4, 28)1, 29)3, 30)4



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# సాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం..

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండలంలోని పలు సాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు మండల తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి తెలిపారు. బుధవారం తమ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ మండలంలోని మైనర్ ఇరిగేషన్, కె సీ కెనాల్, తెలుగు గంగ ఆయకట్టు కింద మొత్తం 14 సాగునీటి సంఘాలు ఉన్నాయన్నారు.అలాగే 116 టి.సీలు గుర్తించడం జరిగిందన్నారు. సాగునీటి సంఘాల టీ సీలకు ప్రభుత్వం త్వరలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ఓటర్ లిస్టును సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఓటర్ జాబితాను తయారుచేసి తుది జాబితా సిద్ధంగా ఉంచడం జరిగిందని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుమతితో త్వరలోనే ఫైనల్ పబ్లికేషన్ విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాలను కూడా గుర్తించడం జరిగిందన్నారు. మైనర్ ఇరిగేషన్, తెలుగు గంగ, కేసీ కెనాల్ ఆయకట్టు కింద 11,754, పురుష ఓటర్లు ,4620 మహిళా ఓటర్లు ఉన్నారన్నారు. మైనర్ ఇరిగేషన్ కింద1120ఓటర్లు,459 మహిళా ఓటర్లు ఉన్నారన్నారు. కేసీ కెనాల్ సంబంధించి 5948 పురుషులు, 2452 మహిళా ఓటర్లు ఉన్నారని, అలాగే తెలుగు ఆయకట్టు కింద 4686 పురుష ఓటర్లు, 1709 మహిళా ఓటర్ల తో కూడిన జాబితాను విడుదల చేయడం జరిగిందని తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి వివరించారు.


మాట్లాడుతున్న తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి

# ఎఫ్‌డిపి నోడల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ



**గడివేముల మేజర్ న్యూస్:** మండలంలోని మంచాలకట్ట గ్రామంలో బుధవారం నాడు ఎఫ్‌డిపి నోడల్ ఆఫీసర్ జగదీశ్వర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. అనంతరం నోడల్ ఆఫీసర్ జగదీష్ రెడ్డి మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాము‌ను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామాలలో ఎవరైనా జబ్బులతో బాధపడేవారు మీ సొంత గ్రామాలకే వైద్య సిబ్బంది వచ్చి వైద్య సేవ నిర్వహిస్తున్నారని ,గ్రామంలోని ప్రజలు గ్రామంలో నిర్వహించే వైద్య సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కార్యక్రమంలో అన్ని రకాల జబ్బులకు వైద్య చికిత్స నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. గ్రామంలో 106 మందికి వైద్య సేవలు అందించారని తెలిపారు. మండలంలోని గని, మంచాలకట్ట, ఎల్కే తండా, ఉండుట్ల, పైబోగుల గ్రామానికి చెందిన ప్రజలు తలముడిపి మెడికల్ ఆఫీసర్ మద్దిలేటి ప్రతినిత్యం ప్రజలకు తలముడిపి వైద్యశాలలో అందుబాటులో ఉంటారని నిత్యం ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాడని మద్దిలేటి తన వైద్య సిబ్బంది ప్రజలకు సేవ అందించడంలో ముందున్నాడని ఆయన కొనియాడారు.మెడికల్‌ఆఫీసర్ మద్దిలేటి, ఎంపీహెచ్‌ఏ నాగరాజు, ఎం ఎల్ హెచ్ పి పావని, 104 సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఇబ్బందికర యాప్‌లను తొలగిస్తాం : డీఈవో

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థన మేరకు లీడర్షిప్ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహిస్తామని కర్నూలు డైట్ కళాశాల ప్రిన్సిపల్, నంద్యాల ఇంచార్జి డిఈఓ, జనార్ధన్రెడ్డి అన్నారు. ఆయన నంద్యాల జిల్లా డిఈఓగా భాద్యతలు చేపట్టి మొదటి సారిగా బుధవారం చాగలమర్రిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి అకస్మిక తనిఖీ చేపట్టారు. అనంతరం ఉపాధ్యాయులతో ఆయన సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా ఉన్న యాప్లను తోలగిస్తామన్నారు. 10వ తరగతి పరిక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించేందుకు కార్యచరణ రూపోందించామని, దానిని కలెక్టర్ మంజూరుకు పంపామన్నారు. ఈ కార్యచరణ ప్రకారం విద్యార్థులకు ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ ఏర్పాటు చేసి, విద్యాబోదనకు అదనపు తరగతుల ఏర్పాటు, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి కూడా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను కోరారు. ఉపాధ్యాయులందరూ సమయ పాలన పాటించాలన్నారు. వీలైనంత త్వరగా ఆపార్ ఐడిలను రూపొందించాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలోని ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని వాటిని భర్తీ చేసేందుకు ఇతర పాఠశాలల్లో అదనంగా ఉన్న ఉపాధ్యాయులను బదిలి చేసి భర్తీ చేసేందుకు సర్ ప్లస్ పోర్టల్ను ఏర్పాటు చేశామన్నారు. పూర్తి స్థాయిలో ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు మేగా డిఎస్సి ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ముఖ్యంగా 10వ తరగతి పరిక్షలు దగ్గర పడుతున్నందున ఆ తరగతులకు సంబంధించిన ఉపాధ్యాయులను త్వరగా నియమిస్తామన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులు 50%పనులు మాత్రమే పూర్తి ఆయ్యాయని. ఈ పనులను పూర్తి చేసేందుకు మనబడి- మన భవిష్యత్తు కార్యక్రమం ద్వారా పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 సయ్యద్ న్యామతుల్లా, ఇంచార్జి హెచ్ ఎం ఐడికె శాస్త్రి, ఉపాధ్యాయ సిబ్బంది ముల్లా మహబూబాబాష, రవింద్రారెడ్డి, సుబ్రమణ్యం. శ్రీనివాసులు, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణం లోని శ్రీ రామకృష్ణ డిగ్రీ అండ్ పీ.జి కళాశాలలోని ఆర్ కె బ్యాడ్మింటన్ అకాడమీ,నంద్యాల క్రీడా భారతి-ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సబ్- జూనియర్స్ డబుల్స్ బ్యాడ్మింటన్‌టోర్నమెంట్ పోటీలు ప్రారంభం మయ్యాయి.ఈ టోర్నమెంట్‌కి ముఖ్యఅతిథిగా రామకృష్ణ విద్యాసంస్థల అధినేత మరియు రాయలసీమ జోన్ ఛైర్మెన్ డాక్టర్ జి.రామకృష్ణ రెడ్డి మరియు శాంతినికేతన్ విద్యా సంస్థల చైర్మన్,క్రీడా భారతి జిల్లా అధ్యక్షుడు ఎస్.సుధాకర్ మరియు జిల్లా కార్యదర్శి ఎన్.సుధాకర్ రామకృష్ణ పి జికళాశాల డైరక్టర్ జి. హేమంత్ రెడ్డి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ జి. రామకృష్ణ రెడ్డి మాట్లాడతూ విద్యార్థులు కేవలం చదువే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలి అని ఇలాంటి టోర్నమెంట్ నిర్వహించిన క్రీడా భారతి నిర్వాహకులకు అబినందనలు తెలియచేశారు . నంద్యాలలో షటిల్ బాడ్మింటన్ లో ఎంతో మంది క్రీడాకారులను స్టేట్ ,నేషనల్ లెవెల్ వరకు అందించిన ఘనత నంది అకాడమీ కి ఉంది అని గతంలో పి.వి సింధు కూడా నంద్యాల్ ప్లేయర్ అని నంద్యాల జిల్లా నుంచి ఇంకా చాల మంది క్రీడా కారులను ప్రోత్సహించాలనే అనే ఉద్దేశ్యంతో ఆర్ కె బాడ్మింటన్ లో ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు క్రీడా భారతి లక్ష్యం ఉత్తమ క్రీడాకారులను తయారు చేయడమే అన్నారు. ఒలంపిడ్ గేమ్స్ లో దేశం తరుపున పతకాలు వచ్చే విధంగా సాధనచేయాలన్నారు.శాంతినికేతన్ విద్యా సంస్థల చైర్మన్,క్రీడా భారతి జిల్లా అధ్యక్షుడు ఎస్.సుధాకర్ మాట్లాడుతూ క్రీడా భారతిని నంద్యాల్ కి పరిచయం చేసి క్రీడాకారుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిరివహించిన డాక్టర్ రామకృష్ణ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.రాబోయే రోజులలో ఇలాంటి క్రీడలను ముందుకు తీసుకోని వెళ్ళాలన్నారు.




# పట్టణ సీఐగా శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ


పట్టణ సీఐ శ్రీనివాసులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు పట్టణ సీఐగా వి. శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ సుదర్శన్ రెడ్డి విజయవాడకు బదిలీపై వెళ్లారు. శ్రీనివాసులు కర్నూలు సైబర్ క్రైమ్ నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. ప్రజలకు ఏ సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు ముందుగా పట్టణ పోలీస్ సిబ్బంది సీఐకు స్వాగతం పలికారు.

# నిరక్షరాస్యులను గుర్తించి చదువు నేర్పించాలి.. ఎంపీడీవో

**విద్య మహిళా భవితకు వెలుగు .. ఏపీఎం**

**మిడుతూరు మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో పొదుపు సంఘాల లోని మహిళలలో ఎవరైనా నిరక్షరాసులు ఉంటే వారిని గుర్తించి వారికి చదువు నేర్పించాలని ఎంపీడీవో దశరథ రామయ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన మిడుతూరులోని స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఉల్లాస్ వయోజన విద్యా వాలంటీర్స్ కు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వయోజన విద్యా సూపర్వైజర్ నెమలయ్య శిక్షణలో సలహాలు సూచనలు తెలిపారు .కుటుంబం మన ఆచారాలు సాంప్రదాయాలు, ఆరోగ్యం ,పరిశుభ్రత, ఎన్నికలు, పిల్లల పెంపకం , చట్టాలు, మాఇంటి మహాలక్ష్మి, డిజిటల్ అక్షరాస్యత తదితర పాఠాలను 4 నెలల్లో నేర్పించాలన్నారు.అనంతరం ఏపీఎం సుబ్బయ్య మాట్లాడుతూ అన్ని దానాలలో విద్యాదానం చాలా గొప్పది అన్నారు .చదువు నేటి మహిళలకు ఆయుధం అన్నారు. మన ఎలా బ్రతకాలి జీవించాలి అనేది విద్య నేర్పిస్తుందని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ రమణ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ వేమారెడ్డి రేణుక దేవి సిసిఎస్ తదితరులు పాల్గొన్నారు.




మహిళలను శిక్షణ ఇస్తున్న దృశ్యం

# అక్షరాస్యతే అభివృద్ధికి మూలం

**బండి ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** అక్షరాస్యతే అభివృద్ధికి మూల్యమని నంద్యాల జిల్లా వయోజన విద్య ఉప సంచాలకులు చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన బండి ఆత్మకూరులోని వెలుగు సమాఖ్య కార్యాలయంలో ఉల్లాస్ (వయోజన విద్యా శాఖ, సెర్ఫ్) వయోజన విద్య గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వయోజన విద్య వాలెంటీర్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఎక్కడైతే మహిళలు అక్షరాస్యత ఉంటుందో ఆ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. వయోజన విద్య ద్వారా మహిళల్లో భవిష్యత్తులో శ్రేయ అభ్యాసాన్ని కొనసాగించడానికి, జ్ఞానాన్ని పెంపొందించడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దస్తగిరి, ఏపీఎం రామశేఖర్ రెడ్డి, సూపర్‌వైజర్ అబ్దుల్ రియాజ్, వెలుగు సీసీలు సుబ్బయ్య, సువర్ణమ్మ, రాహెల్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న బి.సి రాజారెడ్డి


నూతన వధూవరులతో బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** కర్నూలు పట్టణానికి చెందిన బొబ్బల ప్రమీళరాణి, ప్రతాప్ రెడ్డిల పుత్రిక కావ్య పెళ్లి వేడుకలు కర్నూలు పట్టణంలోని జి.ఆర్.సి కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బన గానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ ఉమ్మడి జిల్లాల టెలికం అడ్వైజర్ మాజీ మెంబర్ బి.సి రాజారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

**పాణ్యం, మేజర్ న్యూస్:**


గ్రంథాలయ అధికారి భాగ్యలక్ష్మి

నేటి నుండి 57 వ జాతియ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహించునట్లు పాణ్యం శాఖ గ్రంధాలయ అదికారిణి భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లడుతూ ఈ నెల 14 వ తేది నెహ్రూ జయంతి ని పుర్కరించుకొని బాలల దినోత్సవం కార్యక్రమాలకు అంకురార్ఫణం చేయుట్లు ఆమె తె లిపారు. ఈ నెల 14 న గ్రంధాలయ వారోస్వాల ప్రారంభ వేడుకలు , 15 న పుస్తక ప్రదర్శన 16 వ తేదిన గ్రంధాలయ మూల వ్యవస్థాపకులు గురించి చర్చా వెదిక మధ్యాహ్నం విధ్యార్థులకు వ్యాసరచన పోటిలు 17 వ తేదిన రాష్ట్రంలోనిస స్వాతంత్ర పోరాటం పై ప్రముఖుల స్వాతంత్ర సమరయోధులపై ప్రసంగాలు 18 వ తేదిన విధ్యార్థులకు క్విజ్ పోటిలు విజయనికేతన్ పాఠశాల లో , చిత్రలేఖన పోటిలు మధ్యాహ్నం కె ఆర్ ఆర్ హైస్కూల్ నందు 19 వ తేదిస మహి ళలందరూ ప్రస్తుతం అమ్మాయిలపై వేదింపులపై చర్చవేదికలు , 20 వ తేదిన నాడు ముందు రోజులలో నిర్వహించిన పోటిలలో గెలుపొందిన విధ్యార్థులకు బహుమతుల ప్రధానము, ముగింపు వేడుకలు,సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహింస్తున్నట్లు శాఖా అధికారిణి తెలిపారు.

# ప్రజాధనం దుర్వినియోగం





- 15 మంది విద్యార్థులకు 6 టాయిలెట్లు
- విద్యాశాఖ అధికారుల బాధ్యతరాహితం
- నాడు - నేడు పనులలో లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం
- 15 మంది విద్యార్థుల ఉన్న పాఠశాలకు రూ. 21 లక్షలు పనుల కేటాయింపు

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** పట్టుమని 20 మంది విద్యార్థులేని పాఠశాలకు రెండవ దశ నాడు నేడు పనుల కింద రూ. 12లక్షలు, కాంపౌండ్‌కి మరో రూ. 9లక్షలు మంజూరు అయ్యాయి. రాజకీయ జోక్యంతో పాఠశాల కాంపౌండ్ నిర్మాణం ఆదిలోనే పనులు సాగకుండానే నిలిచిపోయింది. ఇక పాఠశాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు నిర్లక్ష్యంకి తోడు ఇష్టం వచ్చినట్లు వాడేసి ప్రజాధనాన్ని వృధా చేసేసారు మండల విద్యాశాఖ అధికారులు. గత ప్రభుత్వ హయాంలో పాఠశాలల అభివృద్ధితోపాటు విద్యార్థులకు కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో నాడు నీడ పథకం ద్వారా పెద్ద ఎత్తున నిధులను సమర్పించారు. వాటిని సక్రమంగా వినియోగించాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆశలతో పాటు ప్రజాధనం కూడా పెద్ద ఎత్తున దుర్వినియోగం అయింది. మండల కేంద్రానికి పూత వేట దూరంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు కేవలం 15 మంది విద్యార్థులు ఉండగా వారికి బాత్రూములు మాత్రం ఏకంగా ఆరు నిర్మించారు



అధికారులు. అధిక మోతాదులో నిధులు మంజూరు అవడంతో ఇష్టానుసారంగా వాడేశారు. కనీస అవసరమైన కు వాడాల్సిన అధికారులు ఒక ప్రణాళిక బద్ధంగా ఉపయోగించుకోలేక కేవలం 15 మంది విద్యార్థులకు ఆరు బాత్రూములు కట్టేసి చేతులు దులుపుకున్నారు. విద్యార్థులకు బ్లాక్ బోర్డ్ కూడా ఏర్పాటు చేయకపోవడం ఆశ్చర్యకర విషయం. అవసరమైన వాటిని పట్టించుకోకుండా అనవసర మైన పనులు నిర్వహించి నిధులు దుర్వినియోగం పాలుచేశారని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. 2021 సంవత్సరంలో విడుదలైన నాడు నేడు నిధులను ఉపయోగించడంలో అధికారులు విఫలమయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాల గదిలో పగుళ్ళు ఏర్పడినచోట తూతు మంత్రంగా పూతలతో సరి చేయడం వాటి నిర్లక్ష్యానికి నిదర్శనం.

**ఎంఇఒ వివరణ :** గతంలో పాఠశాలను విలీనం చేయడం ద్వారా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉందని, ప్రభుత్వం నిర్దేశించిన నాడు నేడు పనులను పరిశీలించాలని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాము. కాలానుగుణంగా పాఠశాలలో చేపట్టిన నాడు నేడు పనులు పూర్తి అయ్యాయి. ఉన్నతాధికారుల నుండి ఎటువంటి ఆదేశాలు లేకపోవడంతో పనులు పూర్తి చేశాము.

# వైభవంగా తులసీ దామోదర కల్యాణం



తులసీమాతకు పూజ చేస్తున్న భక్తులు



తులసీమాల అలంకరణలో శ్రీకృష్ణుడు, తులసీమాతల దివ్య దర్శనం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** కార్తీక శుద్ధ ద్వాదశి, క్షీరాబ్ధి ద్వాదశి రోజున శ్రీమహావిష్ణువు యోగనిద్ర నుంచి మేల్కొని లక్ష్మీ సమేతంగా దేవతలతో కలిసి తులసివనం(బృందావనం) తులసి కోటలోకి ప్రవేశిస్తాడని స్వామిని పూజించడానికి దేవతలు, రుషులు, యక్షులు, కిన్నెర, యోగులు మొదలైనవారు అంతా వస్తారని పురాణ వచనం. విష్ణు ప్రతిమను తులసికోటలో ఉంచి పూజిస్తే సకల పాపాలు నశించి విష్ణు లోకానికి వెళతారని ఎంతటి పాపాలను కూడా అగ్ని హోత్రంలో వేయబడిన ప్రత్తిపోగును కాల్చివేసినట్లుగా కాల్చివేస్తుందని పేర్కొన్నారు. బుధవారం దామోదర తులసీ వ్రతం పురస్కరించుకుని సంజీవనగర్ కోదండ రామాలయంలో శ్రీతులసీ దామోదర కల్యాణంను శ్రీభగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉసిరి చెట్టు విష్ణు స్వరూపం, తులసి లక్ష్మీ స్వరూపం. ఈ రోజు తులసి దామోదర వ్రతం. అంటే తులసి ఉసిరిక చెట్లకు కల్యాణం చేస్తే లక్ష్మీ నారాయణులకు కల్యాణం చేసిన ఫలం కలుగుతుందని పండితులు తెలిపారు. తులసీవనంలో శ్రీకృష్ణ విగ్రహం వద్ద ఎవరు దీపారాధన చేస్తారో వారికి అనంతమైన పుణ్యం లభిస్తుందన్నారు. అనంతరం తులసిమొక్క ముందు ముగ్గులు వేసి ఆవునెయ్యితో దీపారాధన చేసి తులసీ స్తోత్రాలను పఠించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.




తులసీ కోట వద్ద దీపాలు వెలిగిస్తున్న దృశ్యం



చెన్నకేశవ గ్రామోత్సవం

## సాంప్రదాయబద్ధంగా
# చిలుక ద్వాదశి పూజా కార్యక్రమాలు



తులశీ కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

**అవుకు, మేజర్‌న్యూస్ :** చిలుక ద్వాదశి అనగా క్షీరాంభి ద్వాదశిని పురస్కరించుకొని బుధవారం మండలంలోని అన్ని విష్ణు ఆలయాల్లో సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మండల కేంద్రమైన అవుకులోని శ్రీ భూలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి దేవాలయంలో ఉదయం నుంచే స్వామి వారి మూల విరాట్‌కు పంచామృతాభిషేకం, అర్చన, తదితర కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. అనంతరం గ్రామంలో శ్రీ స్వామి వారిని గ్రామోత్సవం నిర్వహించి తెప్పోత్సవాన్ని కూడా నిర్వహించారు. గ్రామంలోని మహిళలందరూ తమ శక్తి కొలది శ్రీ తులశి బృందావన సమేత శ్రీ కార్తీక దామోదర స్వామి వారిని పూజించారు. శ్రీ తులసి కళ్యాణాన్ని సంప్రదాయ బద్ధంగా నిర్వహించి పూజలు చేసి తాంబూలాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

# వీర బ్రహ్మేంద్రస్వామికి పట్టు వస్త్రాలు



బ్రహ్మంగారి మఠంలో పట్టు వస్త్రాలను తీసుకుపోతున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్:** కడప జిల్లా బ్రహ్మంగారి మఠంలో వెలసిన శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి వారికి మహానంది క్షేత్రం నుండి పట్టు వస్త్రాలను సమర్పించారు. బుధవారం ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి, ఏఈఓ మధులు పట్టు వస్త్రాలు తీసుకొని మహానంది క్షేత్రం నుండి బయలుదేరి వెళ్లారు. బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న బ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవానికి ఆనవాయితీలో భాగంగా పట్టు వస్త్రాలను తీసుకువెళ్లారు. బ్రహ్మంగారి మఠంలో వారికి అక్కడి అధికారులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శాంతారామ్ భట్, సూరపాటి ఆంజనేయ అవధాని, ఉప ప్రధాన అర్చకులు సుబ్బయ్య శర్మ, ఇంచార్జి పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కుడా ఛైర్మెన్‌గా
# సోమిశెట్టి బాధ్యతలు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(కుడా) ఛైర్మన్‌గా సోమిశెట్టి వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు చేపట్టనున్నారు. సోమిశెట్టి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి వివిధ హోదాల్లో సేవలందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆయన సేవలను గుర్తించి కుడా ఛైర్మన్‌గా ఎంపిక చేశారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉన్న సమయంలో రెండు పర్యాయాలు కుడా ఛైర్మన్‌గా పనిచేశారు. కుడా పరిధిలో కర్నూలు జిల్లాలో విస్తరించిన నేపథ్యంలో ఈ పదవికి ప్రాముఖ్యత ఏర్పడింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నారు.

బాలల దినోత్సవ శుభాకాంక్షలు మరియు
సూర్య దినపత్రికకు 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
విద్యార్థిని విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు
- చక్కని విద్యకు మంచి ఎంపిక వికాస్ హైస్కూల్
-10వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత
సంచలనాల కథనాలకు ప్రతీకగా నిలుస్తూ
ప్రజల ఆదరాభిమానాలు
పొందుతున్న సూర్య దినపత్రికకు ...
యాజమాన్యానికి ... పాత్రికేయులకు...
జిల్లా అధికారులకు ... మండల ప్రజలకు ...
ప్రజాప్రతినిధులకు... నాయకులకు...
రైతులకు...స్నేహితులకు...
శ్రేయోభిలాషులకు...ఇవే మా
హృదయపూర్వక
సూర్య దినపత్రిక 18 వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

ఆళ్ళగడ్డ వినోద్
కరస్పాండెంట్
వికాస్ హైస్కూల్ కోవెలకుంట్ల